కుప్పానికి ఇన్నర్ రింగు రోడ్డు

ఫటా ఫట్

- అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీకి ప్రణాళిక సిద్ధం
- రూ.506 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్న ఆర్అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ



సీఎం చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో పెద్దఎత్తున రహదారులను అభివృద్ధి చేయనున్నారు. కుప్పం పట్టణానికి రింగు రోడ్డు, అంతర్రాష్ట్ర రహదారుల అభివృద్ధికి, వంతెనలకు రూ.506 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ వివరాలను ఆర్అండ్‌బీ ఎస్ఈ సత్యనారాయణ 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

● రింగు రోడ్డు కోసం రూ.54 కోట్లు

కుప్పం పట్టణానికి ఇన్నర్ రింగు రోడ్డును పూర్తి చేసేందుకు రూ.54 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాం. ఇప్పటికే కొంతమేర ఉన్న రహదారుల్ని మరో 5 కిలోమీటర్లు నిర్మించి రింగు రోడ్డును పూర్తి చేయనున్నాం.

● ఆర్థిక సంఘం నిధులతో వంతెనలు

16వ ఆర్థిక సంఘం నిధులతో నియోజకవర్గంలో 11 వంతెనల్ని నిర్మించేందుకు రూ.38.50 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. అలాగే రూ.41.15 కోట్ల నాబార్డు నిధులతో 89 కిలోమీటర్ల రహదారుల్ని అభివృద్ధి చేయనున్నాం. సీఆర్ఎఫ్ నిధులతో 67 కిలోమీటర్లున్న 8 రహదారుల్ని రూ.134 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదించాం.

● అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీకి రూ.178 కోట్లు

కుప్పం రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అంతర్రాష్ట్ర రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు రూ.178.51 కోట్లతో ప్రతిపాదనలు పంపించాం. 43 కిలోమీటర్ల పొడవు ఉన్న రహదారుల్ని 5 పనులుగా మంజూరుకు ప్రతిపాదించాం.

● సీఎం వినతులకు రూ.58 కోట్లు

చంద్రబాబు సీఎం అయ్యాక రెండుసార్లు కుప్పంలో పర్యటించారు. ప్రజలనుంచి పలు అర్జీలు స్వీకరించారు. 27 కిలోమీటర్లున్న 5 రహదారుల్ని అభివృద్ధి చేయాలని ప్రజలు అర్జీల్లో కోరారు. వాటికి రూ.58 కోట్ల ఖర్చు అవుతుంది. దాన్ని కూడా తాజా ప్రతిపాదనల్లో పెట్టాం.

- చిత్తూరు సిటీ, ఆంధ్రజ్యోతి

'క్రషర్స్'లో నలుగుతున్న కుప్పం!

క్వారీ ఒకరిది. నడిపేది మరొకరు. కమీషన్లు వసూలు చేసేది వేరొకరు. వీరందరి మధ్యా నలిగిపోయేది మాత్రం గ్రామీణులు. అవును.. జల్లీ క్రషర్లు, క్వారీల కింద కుప్పం గ్రామీణం నలిగిపోతోంది. ఆ క్వారీలను, క్రషర్లను ఆపేసి తమను, వ్యవసాయ భూమిని, పిల్లలను, ముసలివాళ్లను కాపాడమంటూ అధికారులకు గ్రామీణులు ఫిర్యాదుల మీద ఫిర్యాదులు చేస్తున్నారు.


- కుప్పం, ఆంధ్రజ్యోతి



ఆవులనత్తం గ్రామ సమీపంలో ఉన్న జల్లీ క్రషింగ్ యూనిట్

● వెల్లువెత్తుతున్న గ్రామీణుల ఫిర్యాదులు

కుప్పం మండలం ఆవులనత్తం గ్రామ సమీపంలో తమిళనాడుకు చెందిన వ్యక్తి జల్లీ క్వారీ ఉంది. స్థానిక వైసీపీ నాయకులు ఒకరిద్దరు ఇందులో భాగస్వాములు. వైసీపీ హయాంలో బాగానే నడిచింది కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కొంచెం క్వారీ ఆపరేషన్లు ఆగాయి. తర్వాత ఏమైందో ఏమో కానీ, నిరాటంకంగా జల్లీ క్వారీ కొనసాగింది. లైసెన్సు ఉన్నందువల్ల క్వారీ నడుపుకోవడానికి ఏ అడ్డంకీ లేకుండా పోయింది. అయితే పరిసర గ్రామాల ప్రజలు ఈ క్వారీవల్ల తమ వ్యవసాయ భూములు నాశనం అవుతున్నాయని, ఇళ్లు పగులుతున్నాయని, ముసలీ ముతకా అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేయడం ప్రారంభించారు. అనుమతులు ఇచ్చిన భూమి పరిధికి మించి క్వారీ విస్తరించడం కూడా దీనికి కారణమైంది. అయితే ప్రస్తుత అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకులు కొందరు క్వారీకి మద్దతుగా నిలబడి, ఎన్ని అభ్యంతరాలొచ్చినా కొనసాగడానికి సహకరించారు. దీంతో స్థానిక అధికార పార్టీ నాయకులపై ప్రజల్లో వ్యతిరేకత కూడా ఎక్కువైంది.



వరమనూరు సమీపంలో క్రషింగ్ యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రదేశం



వరమనూరు సమీపంలో పశువులను మేపుకోవడానికి వచ్చిన గ్రామీణులు

వరమనూరులో మరో కథ

కుప్పం మండలం కృష్ణదాసనపల్లె పంచాయతీ పరిధిలోని వరమనూరు గ్రామ సమీపంలో గత వైసీపీ హయాంలో ఆ పార్టీ నాయకుడు ఒకరికి జల్లీ క్వారీకోసం లీజు గ్రాంటు అయింది. కొన్ని కార్యకలాపాలు కూడా కొనసాగాయి. ఈలోగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయనకు కార్యకలాపాలు కొనసాగించడం కష్టమైంది. క్రషర్ ఏర్పాటుకు అనుమతులకోసం భూగర్భ గనుల శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈయన ప్రయత్నాల వెనుక అధికార పార్టీకి చెందిన రామకుప్పం మండలం ప్రధాన నాయకుడు ఒకరు ఉన్నట్లు ప్రచారం జరిగింది. అయితే క్రషర్ ఏర్పాటు కాబోతున్నదన్న ప్రచారంతో వరమనూరుతోపాటు పరిసర గ్రామాల ప్రజలు బెంబేలెత్తారు. ఇప్పటికే ఆవులనత్తం గ్రామ సమీపంలో నడుస్తున్న జల్లీ క్వారీ, క్రషింగ్ యూనిట్ల వల్ల గ్రామీణ ప్రజలు పడుతున్న ఇబ్బందులు వారికి బాగానే తెలుసు. ఈ నేపథ్యంలో వరమనూరు గ్రామస్తులు కుప్పం టీడీపీ కార్యాలయానికి నేరుగా వచ్చి జన నాయకుడు పోర్టల్‌లో దీనిపై ఫిర్యాదు చేశారు. క్రషింగ్ యూనిట్‌కు అనుమతి ఇవ్వరాదని, అలా ఇస్తే క్రషర్ వల్ల తమ గ్రామానికి, జీవనానికి ముప్పు ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మండలానికి రెండు దిశల్లో ఇప్పటికే ఉన్న జల్లీ ఫ్యాక్టరీ, ఇక రాబోతున్న క్రషర్స్ వల్ల గ్రామాలు భయపడిపోతున్నాయి. ఎప్పుడు ఎవరి భద్రతకు, ఆస్తులకు, భూములకు నష్టం వాటిల్లుతుందోనని రైతులు, సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనిపై భూగర్భ గనుల శాఖ పలమనేరు ఏడీ బాలసుబ్రహ్మణ్యంను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా.. ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని కడా పీడీ సూచన మేరకు ఆవులనత్తం గ్రామం వద్ద నడుస్తున్న జల్లీ ఫ్యాక్టరీలో క్వారీ ఆపరేషన్లను సస్పెండ్ చేసినట్లు చెప్పారు. అలాగే వరమనూరు వద్ద క్రషర్ ఏర్పాటుకు దరఖాస్తు వచ్చింది కానీ, అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ప్రజల భద్రతకు, వ్యవసాయ భూములకు ముప్పు వాటిల్లే ఏ పర్మిషన్ కూడా భవిష్యత్తులో ఇవ్వబోమని ఆయన స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాలకు విశిష్ట సంఖ్య తప్పనిసరి

● రైతులకు వ్యవసాయశాఖ జేడీ సూచన

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతి రైతు విశిష్ట సంఖ్య కోసం తమ వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయశాఖ జేడీ మురళీకృష్ణ సూచించారు. శుక్రవారం చిత్తూరు రూరల్ మండలంలోని దిగువమాసాపల్లె ఆర్ఎస్‌కే కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడున్న రైతులతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందాలంటే రైతులకు విశిష్ట సంఖ్య తప్పనిసరి అని చెప్పారు. చిత్తూరు మండలంలో 5,600 మంది రైతులకు 3,500 మంది నమోదు చేసుకున్నారన్నారు. ఏడీ ఉమ, ఏవో వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి : కలెక్టర్

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగులు సమయపాలన పాటించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం బంగారుపాళ్యం సచివాలయం-2ను తనిఖీ చేశారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని, ట్యాంక్‌లను 15 రోజులకోసారి క్లోరినేషన్ చేయాలన్నారు. బంగారుపాళ్యం ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి.. కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం కలెక్టర్ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకుని వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశమయ్యారు. గ్రామసభలో వచ్చిన అర్జీలను ఎంతవరకు పరిష్కరించారని ఆరా తీశారు. పంచాయతీ కార్యదర్శులతో సమావేశమై గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్, ఆర్ఐ మధుసూదన్, సర్వేయర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



సచివాలయం వద్ద మాజీ సర్పంచ్ కృష్ణమూర్తితో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్



దివ్వెలు సమర్పిస్తున్న మహిళలు




దేవరెద్దులు



చాందిని బండ్లు

ముగిసిన ఆవుల పబ్బం

● భక్తులతో కిక్కిరిసిన కాటమరాజు ఆలయం



ప్రత్యేక అలంకరణలో కాటమరాజు

చౌడేపల్లె, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): చౌడేపల్లె మండలంలోని 14 గ్రామాల ప్రజలు ఆవుల పబ్బం పేరుతో ప్రత్యేకంగా నిర్వహించే సంక్రాంతి సంబరాలు శుక్రవారం కాటమరాజుకు దివ్వెల సమర్పించటంతో ముగిసింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు నుంజార్లపల్లె, సింగిరిగుంట, నూనెముద్దలపల్లె, పేరావాండ్లపల్లె, పరికిదోన, దొనపల్లె, చిన్నకంపల్లె, మల్లెలవారిపల్లె, దిగువమల్లెలవారి పల్లె, సామిరెడ్డిపల్లె, మదుకూరు, మొరంకిందపల్లె, చౌడగానిపల్లె, గడ్డంవారిపల్లెల్లోని పొలిమేరలో గ్రామదేవతలకు మంగళవాయిద్యాల నడుమ దివ్వెలు సమర్పించారు. అనంతరం కంపల్లెకు చెందిన చాందిని బండిలో కాటమరాజు ఉత్సవమూర్తిని అధిష్ఠింపజేసి.. మంగళవాయిద్యాలు, కోలాటలు, చెక్కభజనలు, బల్లారి డ్రమ్స్‌తో గ్రామాల్లో ఊరేగించారు. దిగువమల్లెలవారిపల్లె, దొనపల్లె, పరికిదోన, పరికిదోన ఎస్సీ కాలని, పేరాపల్లె, నూనెముద్దలవారిపల్లె, కంపల్లె గ్రామాల నుంచి చాందిని బండ్లు.. విద్యుత్ దీపాలు, ప్రభలతో ఊరేగింపుగా దొనపల్లెకు చేరుకున్నాయి. అక్కడినుంచి కోలాటాల నడుమ ప్రత్యేకంగా అలంకరించిన మల్లెలవారిపల్లె, గాజులవారిపల్లె దేవరెద్దులవెంట 14 గ్రామాల మహిళలు దొనపల్లె అటవీప్రాంత సమీపంలోని కాటమరాజు ఆలయం వద్దకు చేరుకున్నారు. ప్రదక్షిణలు నిర్వహించి, స్వామి వారికి దివ్వెలు సమర్పించారు. అలాగే జంతు బలులయ్యాక బంధుమిత్రులకు విందులు ఇవ్వడంతో ఆవుల పబ్బం ఘనంగా ముగిసింది.

నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం



కవలల కలయిక

కవలలు..ఎక్కువ సందర్భాల్లో అచ్చం ఒకలాగే కనిపిస్తారు. కొందరైతే పోల్చుకోలేంతగా ఉంటారు. సాధారణంగా ఇద్దరు కవలల్ని చూస్తేనే ముచ్చట పడతారు. అలాంటిది అచ్చు గుద్దినట్టుండే 'చిత్ర'రూపాలతో 48మంది ఒకోచోట కనిపిస్తే అంతకంటే ఆనందం,ఆశ్చర్యం ఏముంటుంది. ఇదిగో చిత్తూరు గంగనపల్లెలో సంసిద్ధ క్యాంఫర్డ్ విద్యాసంస్థకు చెందిన క్యాంపస్ ఇందుకు వేదికైంది. అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్కూల్ నిర్వాహకులు తమ మూడు బ్రాంచీల్లోని కవలలను ముందస్తుగా శుక్రవారం ఒకచోటకు చేర్చి సందడి చేశారు.

- చిత్తూరు సెంట్రల్, ఆంధ్రజ్యోతి



శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకుని వస్తున్న ఇండియన్ బ్యాంక్ ఎండీ, సీఈవో బినోద్ కుమార్ - సంగీత దర్శకుడు తమన్ - గాయకులు అద్వితీయ, శృతి రంజని

శ్రీవారికి మినీ ట్రక్కు విరాళం

తిరుమల శ్రీవారికి శుక్రవారం అశోక్ లేలాండ్ కంపెనీ బిజినెస్ హెడ్ విప్లవ్ షా రూ.6.60 లక్షల విలువైన సాథీ మినీ ట్రక్కును విరాళంగా అందజేశారు. శ్రీవారి ఆలయం ముందు వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించాక వాహన పత్రాలు, తాళాలను ఆలయ ఏఈవో మోహన్‌రాజుకు అందించారు. ఈ కార్యక్రమంలో అశోక్ లేలాండ్ సేల్స్ హెడ్ శ్రీకాంత్ రాజ తదితరులు పాల్గొన్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి



వాహన పత్రాలు, తాళాలను ఏఈవోకు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు


శ్రీవారి సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 23 కంపార్టుమెంట్లలో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచిఉన్నారు.

బుధవారం నాటి హుండీ ఆదాయం: రూ.4.24 కోట్లు

గురువారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 59,776

తలనీలాలు సమర్పించినవారు: 22,386



భక్తుడికి తొలిపూజ

- ఆగమోక్తంగా కన్నప్ప ధ్వజారోహణం
- శ్రీకాళహస్తీశ్వరుడి మహాశివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ



ముక్కంటి ఆలయం నుంచి కొండపైకి చేరుకుంటున్న భక్తకన్నప్ప ఉత్సవమూర్తి - కన్నప్ప గుడి వద్ద ధ్వజారోహణం చేపడుతున్న వేదపండితులు

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): భక్తుడికే తొలిపూజ అందింది. శ్రీకాళహస్తీశ్వరుడి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రం భక్తకన్నప్పకు ఆగమోక్తంగా ధ్వజారోహణం జరిగింది. తనకు పరమభక్తుడైన కన్నప్పకు కొండపై స్థానం కల్పించి తొలి పూజ చెందేలా శివుడు వరమిచ్చాడని పురాణోక్తి. అందుకనే మహాశివరాత్రి ఉత్సవాల్లో తొలిగా కన్నప్పకు ధ్వజారోహణం నిర్వహించడం ఆనవాయితీ. తొలుత ముక్కంటి ఆలయంలో స్వామి అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. కన్నప్ప ఉత్సవమూర్తిని స్వర్ణాభరణాలతో అలంకరించారు. అభిషేక పూజలు నిర్వహించాక మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ కన్నప్ప కొండపైకి ఊరేగింపుగా తీసుకెళ్లారు. కన్నప్ప ఆలయం ఎదుట ఉత్సవమూర్తిని కొలువుదీర్చారు. ముక్కోటి దేవతలకు సంకల్ప పూజలతో వేదపండితులు ఉత్సవాలకు శాస్త్రోక్తంగా ఆహ్వానం పలికారు. ధ్వజారోహణ క్రతువులో భాగంగా కన్నప్ప ధ్వజస్తంభానికి పూజలు చేశారు. అనంతరం దర్భమామిడి ఆకులతో కట్టిన తెల్లదారంతో ధవళపతాకం, పూలహారాన్ని ఎగురవేసి హారతులను సమర్పించి ఉత్సవాలకు అంకురార్పణ పలికారు. అనంతరం కన్నప్ప ఉత్సవమూర్తిని ముక్కంటి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. సన్నిధివీధిలో బోయ కులస్థులు ఏర్పాటు చేసిన విడిది మండపంలో కొలువుదీర్చారు. సంప్రదాయం ప్రకారం ఉభయదారులైన బోయలు వస్త్రం, నైవేద్యం సమర్పించాక గ్రామోత్సవం ప్రారంభమైంది. సన్నిధివీధి నుంచి రాజగోపురం వరకు, అటు నుంచి చతుర్మాడ వీధుల్లో కన్నప్ప గ్రామోత్సవం సాగింది. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవాల్లో తొలి రోజు కావడంతో పెద్దసంఖ్యలో భక్తులు గ్రామోత్సవాన్ని దర్శించుకున్నారు. ఇక, స్వామివారి ధ్వజారోహణకు ముందు ఆలయంలో వాస్తు పూజ చేయడం ఆనవాయితీ. ఇందులో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయంలోని అద్దాల మండపం వద్ద పూజలు నిర్వహించి, వాస్తు శాంతి పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ఈవో బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, బొజ్జల బృందమ్మ తదితరులు పాల్గొన్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలను శుక్రవారం ప్రారంభించారు.



పురవీధుల్లోఊరేగుతున్న భక్తకన్నప్ప

ముక్కంటి బ్రహ్మోత్సవాల్లో నేడు

- ఉదయం 8.30 గంటలకు వెండి అంబారీ సేవ
- మధ్యాహ్నం 12.30గంటల నుంచి ధ్వజారోహణం
- రాత్రి 8.00 గంటలకు వెండి అంబారి సేవ



ఆలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు

బ్రహ్మోత్సవ శోభ

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఎటు చూసినా పూల అలంకరణలు, విద్యుత్ దీపాలంకరణలతో పట్టణమంతా బ్రహ్మోత్సవ శోభ సంతరించుకుంది. ఆలయ ద్వారాలపై భిక్షాల గాలి గోపురం, సుపథ మండపం వద్ద పూలతో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాలు, ఆలయం లోపల ధ్వజస్తంభం, దక్షిణామూర్తి సన్నిధి, స్వామిఅమ్మవార్ల సన్నిధిలో ఉత్సవ కళ ఉట్టిపడింది. పట్టణంలోని ప్రధాన మార్గాలతో పాటు చతుర్మాడవీధులు అరటిచెట్లు, మామిడి తోరణాలతో కళకళలాడుతున్నాయి.





ఆలయంలో అలంకరణలు - ఆకర్షణీయంగా దర్శనమిస్తున్న ధ్వజస్తంభం

దేశం గర్వించేలా సేవలు అందించాలి

- ఎంబీబీఎస్ విద్యార్థులతో ఎస్‌జీటీ యూనివర్సిటీ వీసీ పూర్ణిమ
- అపోలో యూనివర్సిటీలో ఘనంగా స్నాతకోత్సవం





విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానం చేస్తున్న అధికారులు - ఎంబీబీఎస్ పూర్తయిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): దేశం గర్వించేలా ప్రజలకు సేవలు అందించాలని ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎస్‌జీటీ యూనివర్సిటీ (గురుగావ్) వీసీ పూర్ణిమ సూచించారు. శుక్రవారం మురకంబట్టులోని చిత్తూరు అపోలో యూనివర్సిటీలో స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పూర్ణిమ మాట్లాడుతూ.. వైద్య విద్యను అభ్యసించడం పూర్వజన్మ సుకృతమన్నారు. అపోలో వీసీ వినోద్‌భట్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు నాలుగు ఎంబీబీఎస్ బ్యాచ్‌లు విద్యను పూర్తి చేసుకున్నాయని చెప్పారు. ఈ బ్యాచ్‌లో 116 మంది విద్యార్థులు ఎంబీబీఎస్ పూర్తి చేశారని చెప్పారు. ఓవరాల్ టాపర్‌గా విజయలక్ష్మి నిలిచారన్నారు. ఈమెకు డాక్టర్ ప్రతాప్ సీ రెడ్డి అవార్డును ప్రదానం చేసినట్లు వివరించారు. అపోలో నాలెడ్జ్ సీఈవో శివరామక్రిష్ణన్, అపోలో యూనిట్ హెడ్ నరేష్‌కుమార్‌రెడ్డి, యూనివర్సిటీ డీన్ అల్ఫ్రెడ్ జోసెఫ్ ఆగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం



సాహితీవేత్తలకు సత్కారం

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మాతృభాషలో చదవడం, మాట్లడడం, రాయడం ద్వారానే మానసిక ఆనందం కల్గుతుందని ఎస్ఎస్ ఏపీవో వెంకటరమణ అన్నారు. శుక్రవారం పీసీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు సాహితీ సాంస్కృతిక సమితి నిర్వాహకులు తులసీనాథం నాయుడు, పుష్ప, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు. కొంగారెడ్డిపల్లె విజ్ఞానదీప్తి పాఠశాలలో హరివిల్లు లలితకళావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త వేంపల్లె అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ.. తెలుగు వారంతా పరభాష వ్యామోహంలో పడవద్దని కోరారు. హరినాయుడు మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణకు ప్రభుత్వం, ప్రజలు సంఘటితంగా కృషి చేయాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ రామాంజులమ్మ, హరివిల్లు నిర్వాహకులు మునుస్వామి, భాస్కర్ రెడ్డి, గోవిందన్ తదితరులు పాల్గొన్నారు.



రేస్ కార్ ఆవిష్కరణలో తమన్ తదితరులు

అంబరం సాంకేతిక సంబరం

- ఐఐటీలో అట్టహాసంగా తిరుత్సవ్ ఆరంభం



వేదికపై మాట్లాడుతున్న తమన్

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తిరుపతి ఐఐటీలో తిరుత్సవ్-2025 అట్టహాసంగా ప్రారంభమైంది. టెక్నో కల్చరల్ ఫెస్ట్ తిరుత్సవ్ పేరుతో మూడు రోజులపాటు జరిగే ఈ వేడుక శుక్రవారం ప్రారంభమైంది. సాంకేతిక నైపుణ్యాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఐఐటీ ప్రాంగణాన్ని విద్యుత్ దీపాలతో, 3డీ లైట్లతో తీర్చిదిద్దారు. ముఖ్య అతిథిగా హాజరైన సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్ జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అంతకుముందు ఐఐటీ విద్యార్థుల ఆధ్వర్యంలో సాంకేతిక వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్ జరిగాయి. వినూత్న ఆవిష్కరణలపై చర్చించారు. సాంకేతిక అంశాలను పోటాపోటీగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'తొక్కిసలాట' ఘటనపై రెండో దశ విచారణ

తిరుపతికి చేరుకున్న జస్టిస్ సత్యనారాయణమూర్తి

తిరుపతి(కలెక్టరేట్), ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో జనవరి 8న వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై రెండో దశ విచారణ శనివారం నుంచి మొదలు కానుంది. ఆ ఘటనలో ఆరుగురు మృతి చెందడం, 46మంది గాయపడటంతో ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుదది. ఈ ఘటనపై నిజనిజాలు వెలికి తీయాని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సత్యనారాయణమూర్తి నేతృత్వంలో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. మొదటిదశలో పలువురిని విచారించింది. రెండో దశ విచారణకు గాను శుక్రవారం రాత్రి న్యాయవిచారణ కమిటీ చైర్మన్ జస్టిస్ సత్యనారాయణమూర్తి కలెక్టరేట్‌కు చేరుకున్నారు. శనివారం తొక్కిసలాటలో గాయపడిన బాధితులతో పాటు మృతి చెందిన ఆరుగురు కుటుంబసభ్యుల నుంచీ వివరాలు సేకరించనున్నారు. పద్మావతిపార్కు ఎదురుగా ఉన్న 20 దుకాణాల నిర్వాహకులను విచారిస్తారు. పదిరోజులు సుదీర్ఘంగా తొక్కిసలాట ఘటనపై కమిటీ విచారించింది.ఇప్పటికే 70మందికి నోటీసులు జారీ చేశారు. బాధితుల విచారణానంతరం సస్పెండైన డీఎస్పీ, గోశాల డైరెక్టర్, బదిలీ అయిన ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ జేఈవో గౌతమితో పాటు ఆయా కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న రెవెన్యూ తహసీల్దార్లు, కీలకమైనపోలీసు అధికారులను విచారించనున్నారు.

రేపు తిరుపతికి ముఖ్యమంత్రి చంద్రబాబు రాక



అధికారులతో జిల్లా కలెక్టర్, ఎస్పీ సమీక్ష

తిరుపతి/రేణిగుంట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు ఆదివారం రేణిగుంట రానున్నారు. ఉదయం 8 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. రోడ్డు మార్గాన తూకివాకం సమీపంలోని ఆర్‌పీఆర్ ఫంక్షన్ హాల్లో జరిగే తిరుపతి పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ యాదవ్ కుమారుడి వివాహానికి హాజరు కానున్నారు. వధూవరులను ఆశీర్వదించిన అనంతరం విజయవాడకు తిరుగు ప్రయాణం కానున్నారు. విమానాశ్రయం వద్ద, ఫంక్షన్ హాలు, ఆ రోడ్డు మార్గంలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇతర అధికారులు శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. సమీక్షలు నిర్వహించారు. అదనపు ఎస్పీలు రవి మనోహరాచారి, శ్రీనివాసులు, ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, డీఎంహెచ్‌వో బాలాజీ నాయక్, జిల్లా అధికారులు, విమానాశ్రయ డైరెక్టర్ శ్రీనివాసరావు, తహసీల్దారు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. కాగా, అధికారికంగా సీఎం చంద్రబాబు పర్యటన ఇంకా ఖరారు కాలేదు.







లోకలైసర్ యాంటెన్నాలు

విమానాశ్రయంలో నూతనంగా అమర్చిన డిస్టాన్స్ మెజరింగ్ ఎక్విప్మెంట్ - విమానాశ్రయం రన్‌వేలో అమర్చిన గ్లైడ్ పాత్

తిరుపతి విమానాశ్రయానికి అధునాతన పరికరాలు

రేణిగుంట, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ స్థాయి విమానాలు ల్యాండింగ్ అయ్యేందుకు రూ.153.16 కోట్లతో అధునాతన పరికరాలను ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎయిర్‌పోర్టు అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారని ఎయిర్ పోర్టు డైరెక్టర్ శ్రీనివాసరావు మానే తెలిపారు.

డిస్టెన్స్ మెజర్మెంట్ ఎక్విప్‌మెంట్: ప్రస్తుతమున్న రన్‌వేపై కేవలం 100విమానాలను ఆపరేటివ్ చేసే స్థాయి నుంచి200 విమానాల రాకపోకలను అధునాతన డిస్టెన్స్ మెజర్మెంట్ ఎక్విప్మెంట్‌ను తిరుపతి విమానాశ్రయంలో అమర్చారు. ఈ అధునాతన పరికరానికి రూ.5.61 కోట్లు వెచ్చించారు.

ఇన్‌స్ట్రుమెంటల్ ల్యాండింగ్ సిస్టం(ఐఎల్ఎస్): గతంలో రన్‌వేపై 700 మీటర్ల కెపాసిటీ ఉన్న ఇన్‌స్ట్రుమెంటల్ ల్యాండింగ్ సిస్టం(ఐఎల్ఎస్)ను 1500 మీటర్లకు పెంచి అధునాతన పరికరాన్ని అమర్చారు. విమానాలు దిగే సమయంలో బ్యాలెన్స్ చేసుకుని రన్‌వే మధ్య గీతను గుర్తించి క్షేమంగా ల్యాండింగ్‌కు ఈ పరికరం సహకరిస్తుంది. వాతావరణం అనుకూలించని పరిస్థితుల్లోనూ ల్యాండింగ్‌కు సహకరిస్తుంది. ఈ పరికరం ధర రూ.4.4 కోట్లు.

బోయింగ్ విమానాల రాకపోకలకు సుగమం

రన్‌వేను 3810 మీటర్లతో విస్తరించడంతో బోయింగ్ 777, ఎయిర్ బస్ 330 వంటి పెద్దపెద్ద ఎయిర్‌క్రాఫ్ట్‌లు సురక్షితంగా ల్యాండింగ్ కావచ్చు. ప్రస్తుతం అమర్చిన లైటింగ్ కారణంగా రన్‌వేకు స్పష్టంగా కనిపిస్తుండడంతో క్షేమంగా ల్యాండయ్యేందుకు ఉపయోగపడుతుంది. ఈ రన్‌వే నిర్మాణానికి రూ.143.15కోట్లు వెచ్చించారు. వీటన్నింటినీ శుక్రవారం వర్చువల్ విధానంలో ఏఏఐ అధికారులు లాంఛనంగా ప్రారంభించారు.

'వైష్ణవి' డెయిరీ ఎదుట కార్మికుల ధర్నా



పెళ్లకూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పెళకూఊరు మండలం పునబాక గ్రామంలో మూసేసిన శ్రీ వైష్ణవి డెయిరీ ఎదుట శుక్రవారం కార్మికులు ధర్నా చేపట్టారు. వైసీపీ ప్రభుత్వంలో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించే నెయ్యి కల్తీ వ్యవహారం నేపథ్యంలో ఈ వైష్ణవి పరిశ్రమ మూతపడింది. దీనిపై అధికారులు పలు దఫాలుగా ఈ పరిశ్రమలో తనిఖీలు చేశారు. దీంతో పరిశ్రమ యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా కంపెనీని మూతవేసి ఆచూకీ లేకుండా వెళ్లారు. దీంతో కార్మికులు తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కంపెనీని మూతవేశారని అయినా కొంతకాలం వేచి చూసి తమకు రావాల్సిన గ్రాట్యుటీతో పాటు ఇతర అలవెన్సులు ఇవ్వాలని కంపెనీ ఎదుట టెంటు వేసుకొని ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కంపెనీకి సంబంధించిన ప్రతినిధులు ఆందోళన చేస్తున్న కార్మికుల వద్దకు చేరుకొని నెలరోజుల్లో కార్మికులకు అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

గుర్తు తెలియని వ్యక్తి దారుణహత్య

- ఇసుకలో పూడ్చిపెట్టిన హంతకులు
- ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తిని హతమార్చి ఇసుకలో పూడ్చిపెట్టిన ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. తొట్టంబేడు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపిన వివరాలు... తొట్టంబేడు మండలం శివనాథపురం పరిధిలోని రాజీవ్‌నగర్‌లో పలు నిర్మాణాలు వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్నాయి. శుక్రవారం సుగుణ అనే మహిళ రాజీవ్‌నగర్‌లో ఇంటి నిర్మాణ పనులు చేస్తుండగా ఇసుక తగ్గింది. దీంతో సమీపంలోని అసంపూర్తిగా ఉన్న ఓ ఇంట్లో ఇసుకను తీసుకునేందుకు మరో మహిళను వెంటబెట్టుకుని వెళ్లింది. అక్కడ ఇంట్లో ఇసుకపై ఉన్న సిమెంటు ఇటుకలను పక్కకు తీయగానే మృతదేహం కాలు బయటపడింది. బిత్తర పోయిన వీరిద్దరూ తొట్టంబేడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ తిమ్మయ్య, ఎస్ఐ ఈశ్వరయ్య సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇసుకలోని మృతదేహాన్ని వెలికి తీశారు. సుమారు ఒకటిన్నర నెల క్రితం పూడ్చినట్లు అంచనా వేశారు. శ్రీకాళహస్తి ప్రభుత్వాస్పత్రి వైద్యబృందంతో ఘటనా స్థలంలో పోస్టుమార్టం పూర్తి చేశారు. మృతదేహం వెలుగు చూసిన ఇంటి స్థలం ఎవరిది అన్నది ఆరా తీస్తున్నారు. మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.



మృత్యుంజయేశ్వరస్వామి ఆలయం, స్వామివారు



వైశాఖ మాసంలో బ్రహ్మోత్సవాలు

స్వామివారికి ఏటా వైశాఖ మాసంలో బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తారు. నంది, సింహ, హంస, నెమలి, రావణబ్రహ్మ, అశ్వ, యాళి తదితర వాహన సేవలు జరుగుతాయి.

పంచామృతాభిషేకాలు

ప్రతి సోమ, గురు, శనివారాల్లో పంచా మృతాభిషేకాలు నిర్వహిస్తారు. శివరాత్రికి ప్రత్యేకంగా నాలుగు జాముల్లో స్వామివారికి అభిషేకాలు చేస్తారు. వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. శివరాత్రికి ఆలయంలోనే జాగరణ ఉంటారు. ఈ ఆలయానికి వందల ఎకరాల మాన్యం భూములున్నా.. చాలావరకు దురాక్ర మణలోనే ఉండటం గమనార్హం.



మృత్యుంజయేశ్వరాలయం

పుంగనూరు జమీందారు కట్టిన గుడి

చౌడేపల్లె బజారు వీధిలోని అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి ఆలయా నికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. మృత్యు గండాలను తొలగించే దేవుడిగా భక్తులు కొలుస్తారు.

- చౌడేపల్లె, ఆంధ్రజ్యోతి

400 ఏళ్ల కిందట పుంగనూరు జమీందారు రాజచిక్కరా యలు పెద్దఉప్పరపల్లె దుర్గం కొండపై విడిది చేశా రట. ఆ సమయంలో పరమశివుడు తనకు కలలో కనిపించి.. సమీపంలోని కొలనులో పంచలోహ వినాయకుడు, శివపార్వతుల విగ్రహాలున్నాయని, వాటిని తీసుకుని ఆలయం నిర్మించాలని కోరాడట. భటు లను పంపించి ఆ కొలనులో వెతికిం చగా పరమశివుడు చెప్పినట్లుగానే పంచలోహ విగ్రహాలు లభించాయట. వాటిని పుంగనూరుకు తీసుకెళుతుంటే చౌడేపల్లెకు వచ్చేసరికి రాత్రవడంతో అక్కడ బస చేశారు. ఆ రాత్రి మళ్లీ శివుడు కలలో కనిపించి బస చేసిన చోటే ఆలయం నిర్మించాలని ఆదేశించారట. తంజా వూరు, తమిళనాడు నుంచి శిల్పులను రప్పించి ఏను గుల సాయంతో భారీ రాతి స్తంభాలతో ఆలయం నిర్మాణం చేప




ట్టారు. ఆ సమ యంలో జమీం దారు ఆరోగ్యం క్షీణించగా, ఆలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తనను మృత్యువు నుంచి కాపాడమని స్వామిని వేడుకున్నాడట. ఆరోగ్యం మెరుగుపడి మృత్యు గండం నుంచి బయటపడ్డాడు. గుడి పూర్తయ్యింది. అప్పటి నుంచి భక్తుల కొంగు బంగారంగా, మృత్యు గండాల నుంచి కాపాడే స్వామిగా పేరుగాంచారు. స్వామివారికి 11, 22, 40 రోజుల అఖండ దీపాన్ని వెలి గిస్తే.. మృత్యు గండాలు పోతాయని భక్తుల నమ్మకం.

ఏక శిలతో రాతి ధ్వజస్తంభం

మృత్యుంజయేశ్వర ఆలయంలో 80 అడుగుల ఏక శిలతో రాతి ధ్వజస్తంభం ఉండటం ప్రత్యేకత. ఏటా కార్తీక పౌర్ణమి రోజున ధ్వజస్తంభంపై అఖండ దీపాన్ని వెలిగించి.. కార్తీక దీపో త్సవం నిర్వహిస్తారు. ధ్వజస్తంభం తొలుత నిలబడక పోవడంతో జమీందారు కలత చెంది పుంగనూరుకు తన గుర్రంపై వెళు తుండగా.. దొరబావితోట వద్ద ఓ బ్రాహ్మణుడు తారసపడ్డాడు. ఏమి రాజ అలా ఉన్నావు అని అడగ్గా, జమీందారు విషయాన్ని చెప్పారు. అదేనా అటు చూడు అని ఆ బ్రాహ్మణుడు అనగానే రాతి ధ్వజ స్తంభం తనకు తానుగా నిలబడిందట. వచ్చింది శివుడే అని భావించి బ్రాహ్మణుడు కనిపించిన చోట ఓ కోనే రును, ఓ మండపాన్ని జమీందారు నిర్మించారు.



400 ఏళ్ల కిందటి శాసనం



80 అడుగుల రాతి ధ్వజస్తంభం

మాలలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడమే లక్ష్యం

వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో మాలలను అన్ని రంగాల్లో వెనక్కు నెట్టింది ● మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్

చిత్తూరు అర్బన్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): 'కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మాలలను పారిశ్రామికవేత్త లుగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం డీటీసీ సమావేశపు హాలులో కార్పొరేషన్ ద్వారా మాలల అభి వృద్ధి అనే అంశంపై పలు సంఘాల నేత లతో సమీక్షించారు. గత వైసీపీ ప్రభుత్వం కార్పొరేషన్‌నే కాకుండా మాలలను అన్ని రంగాల్లో వెనక్కు నెట్టిందని విమర్శిం చారు. మాలల స్థితిగతులను తెలుసుకోవ డానికే సభ్యులతో కలిసి జిల్లాల పర్యట



సమావేశంలో ప్రసంగిస్తున్న విజయ్‌కుమార్

నలు చేస్తున్నామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలు, డిమాండ్లను ప్రభుత్వా నికి తెలియజేస్తామన్నారు. డీవీఎంసీ సభ్యులు రాజ్‌కుమార్, మునస్వామి, ధన శేఖర్, వరలక్ష్మి, మురగేశన్‌మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఎస్సీలకు రుణాలు ఇవ్వకపోవడంతో వేలాది మంది నిరుద్యో గులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయా రని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథ కాలను తిరిగి కొనసాగించాలని కోరారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎస్సీ విద్యార్థులున్న ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫల మైందని విజయ్‌కుమార్ విమర్శించారు. సమావేశం తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్ప నకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని హాస్టళ్ల మరమ్మతులకు రూ.12కోట్ల వరకు విడుదల చేశామని, పనులు జరుగుతున్నాయని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా జిల్లా లోని ఎస్సీలకు వెయ్యి యూనిట్లను అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశా మన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమం, సాధికారిత అధికారి చెన్నయ్య, మాల కార్పొరేషన్ డైరెక్టర్లు బాబు, కుమారి, యుగంధర్, పలు సంఘాల నేతలు పాల్గొన్నారు.

రైలు ఢీకొని డిగ్రీ విద్యార్థి మృతి



పుత్తూరు, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): పుత్తూరు రైల్వే సమీపంలో గురువారం రాత్రి రైలు ఢీకొని డిగ్రీ విద్యార్థి బాలాజీ(21) మరణించారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు... చెన్నై కొల్లం ఎక్స్‌ప్రెస్ ఇంజిన్ డ్రైవర్ రైలు పట్టాల మీద నిలుచుకుని వున్న యువకుడిని గుర్తించి హారన్ కొట్టినా పక్కకు పోలేదని తెలిపారు. డ్రైవర్ ఫిర్యాదు ఆధారంగా మృతుడు ఆత్మహత్మకు పాల్పడినాడని భావించి ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు. కేవీబీ పురం మండలం అంజూరు గ్రామానికి చెందిన బాలాజి స్థానిక ఓ ప్రైవేటు హాస్టల్‌లో వుంటూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బికామ్ చదువుకుంటున్నాడు. పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రిలో శవపరీక్ష నిర్వహించారు.

న్యాక్ 'ఎ' గ్రేడ్‌తో పెరిగిన బాధ్యత

● పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జీవనజ్యోతి



సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ జీవనజ్యోతి

చిత్తూరు సెంట్రల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు న్యాక్ 'ఎ' గ్రేడ్ గుర్తింపు రావడంతో ప్రతి ఒక్కరి లోనూ బాధ్యత మరింత పెరిగిందని ప్రిన్సిపాల్ జీవనజ్యోతి అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందితో సమా వేశం నిర్వహించారు. కళాశాలకు ఈ గుర్తింపు రావడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలిపారు. ఐదేళ్ల కాలపరిమితికి 3.13 రేటిం గ్‌తో అటానమస్ ఏ గ్రేడ్ వచ్చిందన్నారు. మరింత కష్టపడి పనిచే యడం ద్వారా గ్రేడ్ పెంచుకునే వీలుందని చెప్పారు. భవిష్యత్తులో కలెక్టర్, చిత్తూరు ఎంపీ, ఎమ్మెల్యే సహకారంతో కళాశాలను యూనివ ర్సిటీగా మార్పు చేయడానికి సమష్టిగా కృషి చేద్దామని పిలుపుని చ్చారు. సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ మీరాసాహెబ్, న్యాక్ కో-ఆర్డినే టర్ హరిప్రసాద్, ఏవో రవికాంత్, అధ్యాపకులు భానుప్రకాష్, శరవణ తదితరులు పాల్గొన్నారు.

మెరిట్ కం రోస్టర్ ప్రకారం సీనియారిటీ జాబితా ఇవ్వండి

డీఈవోకు ఎస్టీయూ విజ్ఞప్తి



డీఈవో కార్యాలయంలో ఎస్టీయూ నాయకులు

చిత్తూరు సెంట్రల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సుప్రీం కోర్టు ఉత్త ర్వులు అనుసరించి టీచర్ల సీనియారిటీ జాబితాను మెరిట్ కం రోస్టర్ ప్రకారం ఇవ్వాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఈ మేరకు డీఈవో వరలక్ష్మిని శుక్రవారం ఆమె చాంబర్‌లో కలిసి విన్నవించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో టీచర్ల పదోన్నతుల జాబితాను డీఎస్సీ సెలక్ష న్ అపాయింట్‌మెంట్ ఆధారంగా తయారు చేయడంతో మెరిట్ ర్యాంకు సాధించినవారు నష్టపోతున్నారని వివరించారు. ఈ కార్యక్ర మంలో ఎస్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గంటా మోహన్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదన్‌మోహన్‌రెడ్డి, మోహన్ చంద్రన్, గణేష్ గుణశేఖర్ తదితరలు పాల్గొన్నారు.

రేపు గంటా కమలమ్మ సాహితీ పురస్కార కార్యక్రమం

చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): చిత్తూరులోని విజయం విద్యాసంస్థల్లో ఆదివారం ఉదయం గంటా కమలమ్మ సాహితీ పురస్కార కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు నిర్వాహకుడు గంటా మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024వ సంవ త్సర గంటా కమలమ్మ సాహితీ పురస్కార పోటీల్లో శ్రీకాకుళానికి చెందిన సాంబమూర్తి రచించిన నాలుగు రెక్కల పిట్ట, నల్గొండవాసి తుల శ్రీనివాస్ రచించిన చింతల తొవ్వ కవితా సంపుటాలు ఎంపిక అయ్యాయని, వీరికి రూ.10వేల నగదు పురస్కారం అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.





ప్రత్యేక అలంకరణలో గంగమ్మ - లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

బోయకొండలో ముగిసిన లక్ష కుంకుమార్చన

చౌడేపల్లె, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వ హించిన లక్ష కుంకుమార్చన శుక్రవారంతో ముగిసింది. ఉదయం అమ్మవారికి ఆలయ అర్చ కులు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యే కంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వేదపండితుల ఆధ్వర్యంలో ఉభయ దారులచే లక్ష కుంకుమార్చన, గణపతి, ఆదిత్య, నవగ్రహ, చండీ హోమాలను నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 800 మంది దంప తులు అమ్మవారి లక్ష కుంకుమార్చన చేపట్టారు. ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ ఏకాంబరం ఉభయదారులకు అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసా దాలు అందించారు.

బాలిక అరచేతిలో కర్పూరం వెలిగించిన విద్యార్థినులు

గాయమవడంతో టీచర్లను ప్రశ్నించిన విద్యార్థిని తల్లిదండ్రులు

సరైన సమాధానం రాకపోవడంతో కలెక్టర్, డీఈవోకు ఫిర్యాదు

వి.కోట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వి.కోట బాలుర ఉన్నత పాఠశాలలో 5వ తరగతి చదు వుతున్న షర్మిక (10) అనే బాలిక అరచేతిలో సహచర విద్యార్థినులు కర్పూరం వెలిగించ డంతో గాయమైంది. విద్యార్థిని తల్లిదండ్రులు తెలిపిన వివరాల మేరకు.. గురువారం మధ్యాహ్నం విరామ సమయంలో బాత్‌రూమ్‌కు వెళ్లిన షర్మికతో కొందరు విద్యార్థినులు వాగ్వాదానికి దిగారు. 'నువ్వు చెప్పేది నిజమైతే అరచేతిలో కర్పూరం వెలిగించుకోవాలి' అని షర్మికకు సహచర విద్యార్థినులు సూచించారు. దీంతో ఆ బాలిక తన అరచేతిలో కర్పూరం పెట్టమని వెలిగిం చుకుంది. అరచేయి కాలడంతో అందరూ పరు గులు తీశారు. ఆ తర్వాత ఇంటికెళ్లిన షర్మిక అరచేతిలో గాయాన్ని తల్లిదండ్రులు గమనించి శుక్రవారం పాఠశాల వద్దకు వచ్చారు. జరిగిన ఘటనపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. వారు సరైన సమాధానం చెప్పకపోగా, తమతో దురు సుగా ప్రవర్తించారంటూ విద్యార్థిని తల్లిదం డ్రులు ఆరోపించారు. ఈ ఘటనపై విచారించి, తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్, డీఈ వోకు ఫిర్యాదు చేశారు.



బాలిక అరచేతిలో కాలిన గాయం

మామిడిలో సస్యరక్షణ పాటించండి

జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి



మామిడి పూతను పరిశీలిస్తున్న మధుసూదన్ రెడ్డి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మామిడిలో పూత దశలో వచ్చే గొంగలి, తామర పురుగు, తెగుళ్లను నివారిస్తేనే అధిక దిగుబడి సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యం మండలంలోని తగ్గువారిపల్లె, గోవర్ధనగిరి గ్రామాల్లోని మామిడి చెట్లకున్న పూతను పరిశీలించారు. పూతలో ఎక్కు వగా గొంగలి, తామర పురుగులు ఆశించాయని, వీటివల్ల దిగుబడి తగ్గు తుందన్నారు. నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా ఫ్లిథోరి మందును లీటర్ నీటికి 0.5 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలన్నారు. తామర పురుగు నివారణకు రీజెంట్ మందును లీటర్ నీటికి 2 ఎం.ఎల్ లేదా రోగర్ మందును వేపనూనె రెండు ఎం.ఎల్‌ను కలిపి పిచికారీ చేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి సాగరిక, అధికా రులు, రైతులు పాల్గొన్నారు.

మాతృభాషను మరవకూడదు

● డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్



విద్యార్థులతో అధ్యాపకులు

వెదురుకుప్పం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మాతృభాషను మరవకూ డదని కార్వేటినగరంలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ(డైట్) ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ ప్రభాకర్ చెప్పారు. శుక్రవారం డైట్‌లో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ.. అమ్మఒడిలో నేర్చు కునేదే మాతృభాష అన్నారు. అధ్యాపకులు సైతం మాతృభాష ప్రాధా న్యాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అధ్యాపకులు చెంగల్రాజు, మహమ్మద్ రఫీ, వెంకటరమణ, నాగరాజ్‌నాయక్, శ్రీనివాసులు, దేవప్రసాద్, అనిత, ఛాత్రో పాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులే పిల్లల ప్రవర్తనకు బాధ్యులు


వార్షికోత్సవ కార్యక్రమాలను ప్రారంభిస్తున్న బీసీ నాగరాజ్ తదితరులు

కుప్పం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పిల్లల ప్రవర్తనకు, వ్యవహార శైలికి తల్లిదండ్రులే ప్రథమ బాధ్యులవుతారని స్ఫూర్తిదాయక వక్త వీపీ పొన్నుస్వామి అన్నారు. బీసీఎన్ విద్యా సంస్థలకు అనుబంధమైన కుప్పం పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చెన్నైకి చెందిన పొన్నుస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను తరచూ పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. దక్షిణాది సినిమా నటుడు, వినోదాత్మక వేదిక ప్రదర్శకులు రోబో గణేశన్ ప్రదర్శన.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో బీసీఎన్ విద్యా సంస్థల చైర్మన్ బీసీ.నాగరాజ్, కుప్పం పబ్లిక్ స్కూల్ చైర్‌పర్సన్ శాంతనాగరాజ్, కేఈసీ వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్‌రాజ్, సీఈవో సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ సుధాకర్ బాబు, కేపీఎస్ ప్రిన్సిపల్ దమయంతి, కేజేసే ప్రిన్సిపాల్ సుప్రియ, కేడీసీ ప్రిన్సిపల్ సుధారాణి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ


అర్జీలను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి లావణ్య తదితరులు

కుప్పం రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో ప్రత్యేకాధికారి లావణ్య శుక్రవారం నూతన పింఛన్లకు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అంతకుముందు వచ్చిన అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో అర్హులైన అర్జీదారులకు పింఛన్లను మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్ర తెలుగు యువ కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, నాయకులు మునిరత్నం, కనకరాజు, బీరప్ప, తిమ్మప్ప, రాము, బాలు, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్బన్ పీహెచ్‌సీ తనిఖీ


ఇళ్లవద్ద పరిశీలిస్తున్న జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరులోని యూపీ హెచ్‌సీని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎంసీఆర్ నగర్‌లో డ్రైడే సందర్భంగా ఇంటింటా అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా కనీసం వంద ఇళ్లను తనిఖీ చేయాలన్నారు. పలమనేరు సబ్ యూనిట్ అధికారి జయశంకర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్యసేవలు


పారిశుధ్య కార్మికురాలిని పరీక్షిస్తున్న వైద్యాధికారి నిరంజన్‌కుమార్

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిరంజన్‌కుమార్ పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వి. రమణారెడ్డి, వైద్యాధికారి జయశంకర్, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంజనీర్స్ డైరీ ఆవిష్కరణ


ఇంజనీర్స్ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరు నియోజకవర్గ అసోసియేషన్ ఆఫ్ సెక్రటరియేట్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీలను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే అమరనాథరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ విద్యాసాగర్, సభ్యులు బాలచంద్ర, షమీర్, కళ్యాణ్ కృష్ణ, కార్తిక్, భాగ్యరాజ్, వశీం, మురళీ, శ్రీరామ్, టిప్పు సుల్తాన్, ఆదాం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మంగళంలో లోపించిన పారిశుధ్యం


మంగళంలోని వీధిలో నిలిచిన మురుగునీరు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు మండలంలోని మంగళం గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారింది. మురుగునీటి కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని వ్యర్థపునీరు వీధుల్లోకి ప్రవహించడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు అధికం కావడంతో పాటు స్థానికులు అధికంగా జ్వరాల బారిన పడుతున్నారు. వీధుల్లో మురుగునీటి నిల్వలతో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగునీటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

24న ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఈనెల 24న పుంగనూరు తహసీల్దార్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, ఎస్సీ, ఎస్టీ కుల సంఘ నాయకులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. పనుల టార్గెట్‌ను మార్చి 31 నాటికి పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని, పనులు పారదర్శకంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో షౌకత్, జేఈ కృష్ణయ్య, టీఏలు జ్యోతిరెడ్డి, మహేంద్ర, కీర్తి, సుభాషిణి, సీవో బావాజాన్, ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అడవినాథునికుంట మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు పాఠశాలలో గాని, ఆన్‌లైన్‌లోగాని సంప్రదించాలని కోరారు.

జేఈఈలో టాపర్‌కు ఎమ్మెల్యే అభినందనలు


సాయిబృందను అభినందిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి) : జేఈఈ పరీక్షలో జిల్లా టాపర్‌గా రాణించిన విద్యార్థిని సాయిబృందను శుక్రవారం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అభినందించారు. పలమనేరుకు చెందిన సాయిబృంద స్థానిక మదర్‌థెరిసా జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల మొదట్లో జరిగిన జేఈఈ మెయిన్స్‌లో 98.01 శాతం మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లా టాపర్ నిలిచింది. దీంతో ఎమ్మెల్యే తన కార్యాలయంలో అభినందించి జ్ఞాపిక అందించారు. కళాశాల యాజమాన్యాన్ని సైతం అభినందించారు. కార్యక్రమంలో మదర్ థెరిసా కళాశాల అకడమిక్ అడ్వైజర్ రాజేంద్రరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు

చౌడేపల్లె, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోఆర్డీ కృష్ణవేణి, కెనరా బ్యాంకు మేనేజర్ ఉదయకుమార్, బ్యాంకు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

25న బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 25న బీసీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఖాదర్‌బాషా తెలిపారు. దరఖాస్తుదారులు హాజరు కావాలని కోరారు.

● రొంపిచెర్ల: రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు 189 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మండలానికి 42 యూనిట్లు మంజూరు కాగా.. 316 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి, సప్తగిరి బ్యాంక్ మేనేజరు భువనేశ్వర్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉపాధి లక్ష్యాలను పూర్తిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న క్లస్టర్ ఏపీడీ శ్రీనివాసులు

కల్లూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో లక్ష్యాలను పూర్తి చేయాలని క్లస్టర్ ఏపీడీ శ్రీనివాసులు తెలిపారు. పులిచెర్ల ఉపాధి హామీ కార్యాలయంలో శుక్రవారం సిబ్బందితో ఆయన సమీక్షించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి పనులపై పంచాయతీల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ పంచాయతీల్లో చేపట్టాల్సిన పనుల టార్గెట్‌ను మార్చి 31కి పూర్తి చేయాలన్నారు. ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని, పనులు పారదర్శకంగా ఉండాలన్నారు. ఏపీవో షౌకత్, జేఈ కృష్ణయ్య, టీఏలు జ్యోతిరెడ్డి, మహేంద్ర, కీర్తి, సుభాషిణి, సీవో బావాజాన్ పాల్గొన్నారు.

కోలాహలంగా వీరాంజనేయస్వామి పల్లకిసేవ


పట్టువస్త్రాలు సమర్పించేందుకు వెళుతున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వి.కోటలో వెలసిన వీరాంజనేయస్వామి పల్లకి సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయాన్నే స్వామి వారికి అభిషేకాలు చేపట్టారు. సాయంత్రం పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్రనాయుడు, మాజీ ఎంపీపీ సులోచనారంగనాథ్, టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు పట్టణంలో ప్రదర్శనగా వచ్చి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

టీబీ వ్యాధిపై అవగాహన అవసరం

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): టీబీ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని జిల్లా టీబీ నివారణ అధికారి వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంతపేట మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినప్పుడు గళ్ల వారడం, గళ్లలో రక్త రావడం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఇది టీబీ వ్యాధికి సంకేతమన్నారు.ఈ వ్యాధికి ప్రభుత్వం మందులు, చికిత్స ఉచితంగా అందిస్తోందన్నారు.

విచ్చలవిడిగా 'రియల్' వ్యాపారం..!

● పలమనేరు మున్సిపాలిటీలో 39 లేఅవుట్లు ● కేవలం మూడింటికి మాత్రమే అప్రూవల్
● మున్సిపల్ నోటీసులు ఖాతరు చేయని రియల్టర్లు ● స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకోని అధికారులు



పలమనేరు జాతీయ రహదారిపై చరణ్ హోటల్ సమీపంలో...


ఏఎస్‌నగర్‌లో మున్సిపాలిటీకి కేటాయించిన స్థలం

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరు మున్సిపాలిటీలో అక్రమ లేఅవుట్లు వేసి సొమ్ము చేసుకొన్న రియల్టర్లు మున్సిపల్ అధికారుల నోటీసులను ఖాతరు చేయడం లేదు. మున్సిపాలిటీలో మొత్తం 39 లేఅవుట్లు ఉండగా.. ఇందులో కేవలం మూడు లేఅవుట్లకు మాత్రమే అప్రూవల్ ఉండగా.. మిగిలిన 36 లేఅవుట్లు ఇప్పటివరకు అప్రూవల్‌కు నోచుకోలేదు. అక్రమ లేఅవుట్లు వేసి ఏళ్లు గడుస్తున్నా గత కొన్నేళ్లుగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని అధికారులు ఇప్పటి వరకు పలుమార్లు నోటీసులు ఇచ్చినా వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వీరి వద్ద స్థలాలు తీసుకొన్న వారు ఇళ్ల నిర్మాణాలు చేసుకోగా మరికొందరు స్థలాలు విక్రయాలు చేస్తున్నారు. ప్రభుత్వం మారిన ప్రతిసారి అక్రమ లేఅవుట్లు క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఇస్తున్న గడువు తేదీలు మారుతున్నాయి తప్ప క్రమబద్ధీకరణ మాత్రం జరగడం లేదు. అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో రియల్ వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది.

స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవడంలో అలసత్వం

పలమనేరు మున్సిపాలిటిలో కేవలం మూడు లేఅవుట్లు మాత్రమే అప్రూవల్ లేఅవుట్లు ఉన్నాయి. లేఅవుట్లు వేసిన సమయంలో రియల్టర్లు మున్సిపల్ నిబంధనల మేరకు స్థలంలో దాదాపు 10 శాతం ప్రజోపయోగం కోసం మున్సిపాలిటీ పేరున రిజిస్ట్రేషన్ చేసివ్వాల్సి ఉంటుంది. అయితే పలమనేరు మున్సిపాలిటీలో అప్రూవల్ లేఅవుట్లలో రియల్టర్లు మున్సిపాలిటీకి రిజిస్ట్రేషన్ చేయించేందుకు నిబంధనల మేర స్థలాలు ఉంచారు. అయితే వీటిని దాదాపు 15 సంవత్సరాలుగా మున్సిపల్ అధికారులు మున్సిపాలిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. దీంతో కొందరు మున్సిపాలిటీకి కేటాయించిన స్థలం సైతం ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై వెంటనే స్పందించి లక్షల విలువ చేసే మున్సిపల్ స్థలాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

త్వరలోనే రిజిస్ట్రేషన్ చేయించుకుంటాం



పలమనేరులో మున్సిపాలిటీకి అప్రూవల్ లేఅవుట్లను పరిశీలిస్తాం. అక్రమ లేఅవుట్లను పరిశీలించి నోటీసులు జారీ చేస్తాం. విషయం ఇటీవలే నా దృష్టికి వచ్చింది. స్థలాలను త్వరలోనే మున్సిపాలిటీ పేరున రియల్టర్ల నుంచి రిజిస్ట్రేషన్ చేయించుకుంటాం.

- ఎన్.వి. రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్

తాగునీటి సమస్యకు ముందస్తు చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ రెడ్డీశ్వరరెడ్డి

రొంపిచెర్ల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): వేసవి ప్రారంభం కానుండటంతో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి కోరారు. రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ రెడ్డీశ్వరరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల వివరాలు తెలపాలన్నారు. ఆవులు లేని వారికి గోకులం షెడ్లు ఇచ్చారని ఆరోపించారు. ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తాగునీటి సమస్యలపై ముందస్తు నివేదికలు జిల్లా అధికారులకు పంపామన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వైభవంగా యల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠ


మహాకుంభాభిషేకం వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

కల్లూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పులిచెర్లలో నూతనంగా నిర్మించిన యల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ, మహాకుంభాషేక వేడుకలు శుక్రవారం సాయంత్రం వైభవంగా చేపట్టారు. ఆలయంలో గంగ పూజతో కుంభాభిషేకం వేడుకలను ఆలయ కమిటీ చైర్మన్ మురళీ మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసమూర్తి దీక్షితులు, భక్తులు పాల్గొన్నారు.

సారా విక్రయాలకు పాల్పడితే కేసుల నమోదు


నవోదయం 2.0 కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకట మోహన్

రామకుప్పం, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కుప్పం ఎక్సైజ్ సీఐ నాగరాజు, రామకుప్పం ఎస్ఐ వెంకటమోహన్ హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధి పీఎంకేతాండాలో నిర్వహించిన నవోదయం 2.0 కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజల ఆరోగ్యపరిరక్షణలో భాగంగా ప్రభుత్వం సారా తయారీ, విక్రయాలను నిరోధించేందుకు నడుం బిగించిందన్నారు. అలాగే సారా తాగడంతో కలిగే దుష్పరిణామాలు, అనారోగ్య సమస్యలను వివరించారు. సారా తయారీ, విక్రయాలకు పాల్పడకుండా దూరంగా ఉంటే ప్రభుత్వం వారికి ఉపాధి కల్పన విషయంలో అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, ఆర్ఐ నారాయణప్ప, అటవీ విభాగాధికారి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో విరూపాక్షి మారెమ్మ



పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పట్టణ నడిబొడ్డున వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా పెసర గింజలతో అలంకరించి పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. మహిళలు ఉపవాసాలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నేడు వి.కోట మండల సమావేశం

వి.కోట, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): ఈనెల 22న శనివారం వి.కోట మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ యువరాజ్, ఎంపీడీవో ఈశ్వరన్ తెలిపారు. అభివృద్ధి నివేదికలతో అన్నిశాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు విధిగా హాజరు కావాలని కోరారు.

బాలికల వసతిగృహం తనిఖీ

పుంగనూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పుంగనూరులోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను శుక్రవారం సాయంత్రం సీఐ శ్రీనివాసులు తనిఖీ చేశారు. హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థినులకు రక్షణ కల్పించాలని సూచించారు. పిల్లల భద్రతపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

పుంగనూరు మదరసాలో బాలుడి అదృశ్యం

పుంగనూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు మండలం గూడూరుపల్లె సమీపంలోని మదరసాలో శుక్రవారం ఓ బాలుడు అదృశ్యమైనట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు. పుంగనూరు నక్కబండకు చెందిన నసీబా, షేక్ హసేన్ దంపతుల కుమారుడు ఎస్.మహ్మద్ (11) స్థానిక మదరసాల్లో చదువుతున్నాడు. శుక్రవారం తన కుమారుడు కనిపించం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

మున్సిపల్ కార్మికుడిపై దాడి


గాయపడిన కేశవులు

పుంగనూరు రూరల్, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుడిపై ఓ యువకుడు దాడి చేసి గాయపరిచిన సంఘటన శుక్రవారం పుంగనూరులో జరిగింది. కోనేటిపాళ్యంలో కాపురం ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు కేశవులు పని నిమిత్తం ఇంటి నుంచి బయలుదేరుతుండగా అదే ప్రాంతంలో కాపురం ఉన్న రమేశ్ కుమారుడు సుజయ్‌కుమార్ (11) ఇనుప రాడ్డుతో దాడి చేసి గాయపరిచాడు. బాధితుడు కేశవులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సారా ఆరోగ్యానికి హానికరం

● ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 14405

చిత్తూరు సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సారా ఆరోగ్యానికి హానికరమని చిత్తూరు ఎక్సైజ్ అర్బన్, రూరల్ సీఐలు శ్రీహరిరెడ్డి, పురుషోత్తం అన్నారు. సారాపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిత్తూరు ఎక్సైజ్ అర్బన్ స్టేషన్ పరిధిలోని గుడిపాల మండలం చిత్తపార, తుమ్మిందపాళ్యంలో, రూరల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని యాదమరి మండలం సంపంగి నెల్లూరు, రంగనాయకపురం ప్రాంతాల్లో వేరువేరుగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. సీఐలు మాట్లాడుతూ సారా తయారు చేసినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారి వివరాలు టోల్‌ఫ్రీ నెంబర్ 14405కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సైలు పృథ్వి, మోహనకృష్ణ, రమణరాజు, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం


పలమనేరులో విద్యార్థినికి బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్


కల్లూరు: అష్టదిగ్గజ కవుల వేషధారణలో..

పలమనేరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): పలమనేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటేసులు మాట్లాడుతూ మాతృభాష అమ్మపాలవంటిదని, ఇతర భాషలు అంగడిలో అమ్మే పాలవంటివన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ వాసు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలోనే కాకుండా ఉన్నత స్థాయిలోనూ మాతృభాషలో అభ్యసనం సులభతరమన్నారు. మొదటి, రెండు సెమిస్టర్లల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. హిందీ విభాగాధిపతి డాక్టర్ షేక్ బేనజీర్, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, అధ్యాపకులు నిజాముద్దీన్ , నూరుల్లా, రాజేష్‌బాబు, చిదంబరం, నందీశ్వరయ్య, సుబ్బయ్య నాయుడు, కిరణ్‌బాబు విద్యార్థులు పాల్గొన్నారు.

●గంగవరం: మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించి ప్రతిఒక్కరూ తెలుగు భాషను రక్షించడానికి కృషిచేయాలని గంగవరం ఎంఈవో వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, పుస్తకాలను అందించారు. తెలుగు భాష పరిరక్షణకు తులసీనాధం నాయుడు , మురళీమోహన్, కిరణ్‌కుమార్, దామోదరం, కృష్ణకుమారి, దామోదర్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

● సోమల: నంజంపేట హైస్కూల్‌లో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు మాతృభాష గొప్పదనాన్ని వివరించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కుసుమాంబ, శ్రీదేవి, కమలమ్మ, మోహన్‌రెడ్డి, స్వాతి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

●పుంగనూరు: సమాజంలో ప్రతిఒక్కరూ మాతృభాషను చాటుకోవాలని పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీకాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక కళాశాల ఆవరణలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాషకు ఉన్న ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, రాజశేఖర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● కల్లూరు: విద్యార్థులు మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని పాఠశాల హెచ్‌ఎం శ్రీవాణి తెలిపారు. పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బడిలో భాషల సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు వెంకటశిద్దులు, దొరస్వామి, ఈశ్వరయ్య, కాటయ్య, రాజేంద్ర, అమృతవల్లి, కిరణ్మయి, వెంకటరమణారెడ్డి, చలపతి పాల్గొన్నారు.


సోమల మండలం నంజంపేట హైస్కూల్‌లో..


ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

సీఎం సహాయనిధి ఆర్థిక సాయం అందజేత



మోహన్ నాయుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గుడిపాల పంచాయతీ ముత్తు వాళ్లూరు గ్రామానికి చెందిన మోహన్ నాయుడు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతుండడంతో మాజీ ఎంపీటీసీ తుమ్మల సాంబశివ నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు శంకర్ చౌదరిలు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సీఎం సహాయ నిధికి సిఫార్సు చేశారు. వెంటనే సీఎం స్పందించి పంపించిన రూ.79వేల చెక్కును మోహన్ నాయుడికి శుక్రవారం ఎమ్మెల్యే అందజేశారు.

రహదారి నిర్మాణానికి అనుమతులు ఇవ్వండి

● జిల్లా అటవీ అధికారికి వినతి



జిల్లా అటవీ అధికారి భరణికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అటవీ సమీప గ్రామాలకు వెళ్లేందుకు రిజర్వు ఫారెస్టులో ఉన్న రోడ్ల నిర్మాణానికి అనుమతిని కోరుతూ శుక్రవారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్ గ్రామస్తులతో కలిసి జిల్లా అటవీ అధికారి భరణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంబ ఎస్టీ కాలనీ నుంచి జగమర్ల పంచాయతీలోని దేవళంపేట ఎస్టీ కాలనీ వరకు సుమారు 1.7 కిలోమీటర్లు ఉందని, అలాగే లక్ష్మీపురం నుంచి కేఎం కండ్రిగ వరకు ఉన్న రెండు కిలోమీటర్లు, కోదలమడుగు పంచాయతీలోని బండ్ల దొడ్డి గ్రామం నుంచి తమిళనాడు బార్డర్ సైనిగుంట వరకు ఉన్న రిజర్వు ఫారెస్టులో రోడ్డు నిర్మాణానికి అనుమతుల కోసం జిల్లా అటవీ అధికారి భరణిని కలిశామన్నారు. అలాగే తుంబ ప్రాజెక్టులో యానాదులు చేపలు పట్టుకుని జీవనం సాగించేందుకు వారికి అనుమతి ఇవ్వాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మురళీమోహన్, చిరంజీవి, గురుస్వామి యాదవ్ పాల్గొన్నారు.

సారా ఆరోగ్యానికి హానికరం

● ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నెంబర్ 14405

చిత్తూరు సిటీ, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సారా ఆరోగ్యానికి హానికరమని చిత్తూరు ఎక్సైజ్ అర్బన్, రూరల్ సీఐలు శ్రీహరిరెడ్డి, పురుషోత్తం అన్నారు. సారాపై అవగాహన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చిత్తూరు ఎక్సైజ్ అర్బన్ స్టేషన్ పరిధిలోని గుడిపాల మండలం చిత్తపార, తుమ్మిందపాళ్యంలో, రూరల్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని యాదమరి మండలం సంపంగి నెల్లూరు, రంగనాయకపురం ప్రాంతాల్లో వేరువేరుగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. సీఐలు మాట్లాడుతూ సారా తయారు చేసినా, రవాణా చేసినా, నిల్వ ఉంచినా, విక్రయించినా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇటువంటి నేరాలకు పాల్పడే వారి వివరాలు టోల్‌ఫ్రీ నెంబర్ 14405కు ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని వారు చెప్పారు. కార్యక్రమంలో ఎస్సైలు పృథ్వి, మోహనకృష్ణ, రమణరాజు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సారా తయారుచేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని కార్వేటినగరం ఎక్సైజ్ సీఐ శిరీషాదేవి హెచ్చరించారు. శుక్రవారం పెద్ద తయ్యూరులో సారా నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరి (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌ను సారారహిత రాష్ట్రంగా తయారుచేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం నవోదయం-2 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని నగరి ఎక్సైజ్ సీఐ మహేశ్వర్ తెలిపారు. మండల పరిధిలోని అడవికొత్తూరులో శుక్రవారం గ్రామస్తులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సారా తయారు చేయకుండా, అమ్మకుండా తగు చర్యలు తీసుకోవడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. సారా వలన కలిగే అనర్థాల గురించి వివరించారు.

రీసర్వే అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి: ఆర్డీవో



సమావేశంలో పాల్గొన్న ఆర్డీవో శ్రీనివాసులు

యాదమరి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): రీసర్వే, రెవెన్యూ గ్రామసభల్లో వచ్చిన ప్రతి అర్జీ పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్డీవో శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సచివాలయ వీఆర్వో, సర్వే సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలపరిధిలో ఇప్పటి వరకు అందిన రెవెన్యూ రీసర్వే ఫిర్యాదుల పరిష్కారంలో వెనుకబడి ఉండడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్జీల పరిష్కారం వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం సిద్ధారెడ్డిపల్లిలో జరిగిన రీసర్వే కార్యక్రమంలో పాల్గొని పరిశీలించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గిరిప్రకాష్, తహసీల్దార్ పార్థసారథి, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ తులసీధర్, వీఆర్వోలు సురేష్, వేలాయుధం, రూపా, కుమార్, సురేష్ బాబు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు పెంచాలి

శ్రీరంగరాజపురం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): గ్రీన్ అంబాసిడర్ కార్మికులకు జీతాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగసుబ్బరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, గౌరవ అధ్యక్షుడు నాగరాజు, గ్రీన్ అంబాసిడర్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు డిమాండ్‌చేశారు. శుక్రవారం ఎస్ఆర్‌పురంలో జిల్లా స్థాయి రెండవ మహాసభను ఏఐటీయూసీ గ్రీన్ అంబాసిడర్ జిల్లా కార్యదర్శి గోవిందస్వామి అధ్యక్షతన నిర్వహించారు. అంతకు ముందు పుల్లూరు క్రాస్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. నాగసుబ్బరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విజయ్‌కుమార్, పూర్ణ, ఏసుపాదం, రాజేంద్ర, ఈషాక్, మోహన, అర్పుదం, దీప, మంజుల, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు అధైర్యపడొద్దు

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు ఓ శక్తిగా ఎదిగి తమకాళ్లపై తాము నిలబడాలని వెస్ట్ సీఐ శ్రీధర్, ఎస్ఐ రామ్మోహన్ అన్నారు. శుక్రవారం గుడిపాల క్రాస్‌లో ఉన్న బాలికల హాస్టల్‌లో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, కాలేజీల వద్ద ఎవరైనా ఆకతాయిలు వేధిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని చెప్పారు. మీ కోసమే హెల్ప్‌లైన్ నెంబర్లను హాస్టళ్ల వద్ద అతికిస్తున్నామన్నారు. విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు ప్రభుత్వ విప్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌డే

గంగాధరనెల్లూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో శనివారం ప్రజాసమస్యలపై అర్జీలు స్వీకరించనున్నట్లు ఎంపీడీవో హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

యూరియాకు కొరతలేదు

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు యూరియా కొరత ఉండదని ఏవో మాధవి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ మండలంలో రైతులందరికీ ప్రభుత్వం కేటాయించిన యూరియాను రైతు భరోసా కేంద్రాల్లో పంపిణీ చేస్తున్నామని, రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతులు తమ పొలాల్లో తగిన మోతాదులోనే యూరియాను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో తులసీరెడ్డి, కె.భువనేశ్వరి, యోగప్రియ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాకవేడు చెరువుకు వేలం

నగరి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీలోని కాకవేడు వార్డు సచివాలయంలో శనివారం కాకవేడు చెరువుకు సంబంధించి బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు కృష్ణాపురం ప్రాజెక్టు మత్స్య అభివృద్ధి అధికారి రామ్‌మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బెల్టుషాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పానాటూరు వద్ద బెల్టు షాపు నిర్వహిస్తున్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. ఎస్ఐ మీడియాతో మాట్లాడుతూ పానాటూరుకు చెందిన తిరుమలరెడ్డి తన పెట్టి షాపులో మద్యం బాటిళ్లు పెట్టుకుని అమ్ముతున్నారనే సమాచారం వచ్చిందన్నారు. పోలీసులు అక్కడికి వెళ్లి పరిశీలించగా అతడి వద్ద ఉన్న 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రాసనపల్లిలో ఎక్సైజ్ అధికారుల దాడులు

● 800 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాసనపల్లి పరిసర ప్రాంతాల్లో శుక్రవారం అసిస్టెంట్ కమిషనర్ రాజేశ్వరి ఆదేశాల మేరకు చిత్తూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. రాసనపల్లి అటవీప్రాంతమైన పిల్లిగుట్ట సమీపంలో నాలుగు డ్రమ్ముల్లో నిల్వవున్న 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ తయారీకి పాల్పడిన వారిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎక్సైజ్ సిబ్బంది దేవప్రసాద్, డిల్లీబాబు, రాజేష్, క్రిష్ణవేణి, తంబీష్‌లు పాల్గొన్నారు.

11 లీటర్ల సారా స్వాధీనం

వెదురుకుప్పం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): వెదురుకుప్పంలోని సారా స్థావరాలపై ఎస్ఐ వెంకటసుబ్బయ్య, కానిస్టేబుళ్లు గవాస్కర్, గంగయ్య, కళ్యాణ్‌కుమార్ శుక్రవారం దాడి చేశారు. ఈ క్రమంలో పచ్చికాపల్లం పంచాయతీ నక్కలాంపల్లి అటవీ ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా 11 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల ఊటను ధ్వంసం చేశామని, వెదురుకుప్పం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేశామని ఎస్ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు.

మద్యం విక్రేత అరెస్టు

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్ముతున్న వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. తుంబకుప్పం గ్రామానికి చెందిన మునిరత్నం రెడ్డి తన ఇంటి వద్ద మద్యం అమ్ముతుండగా అదుపులోకి తీసుకుని అతడి వద్ద ఉన్న 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పాడి ఆవుల చోరీల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

యాదమరి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలో పాడిఆవుల చోరీ జరుగుతుండడంతో అప్రమత్తంగా ఉండాలని యాదమరి పోలీసులు రైతులకు సూచించారు. ఎస్ఐ ఈశ్వర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇటీవల స్థానికంగా సమీప మండలాల్లో ఆవులు దొంగిలించే నార్త్ ఇండియా గ్యాంగులు కొన్ని తిరుగుతున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. రానున్న వేసవి కాలంలో ఆవులను బయట కట్టిపెట్టడం వల్ల దొంగలు ఎత్తుకెళ్లడానికి సులువుగా ఉంటుంది కనుక, పాడి ఆవులు ఉన్న రైతులు తగుజాగ్రత్తలు వహించాలని విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): చిత్తూరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని 33 కేవీ, 11 కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతు కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఈఈ మునిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కొంగారెడ్డిపల్లి సెక్షన్ పరిధిలోని మల్లికార్జున కాలనీ, కట్టమంచి, రెడ్డి అండ్ రెడ్డి కాలనీ, లాయర్స్ కాలనీ, వెంగళరావు కాలనీ, రీడ్స్‌పేట, ఎస్పీ బంగ్లా, జేసీ బంగ్లా, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

ద్విచక్ర వాహనంలో పొగలు



చిత్తూరు అర్బన్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నగరపాలక కార్యాలయంలో ఆపి ఉంచిన ఓ ద్విచక్రవాహనంలో ఉన్నట్లుండి పొగలు వచ్చాయి. నగరంలోని భరత్‌నగర్‌కు చెందిన ఓ మహిళ ఇంటి పన్ను చెల్లించడానికి కార్యాలయానికి వచ్చారు. వాహనాన్ని ఆపి లోనికి వెళ్లిన సెకండ్ల వ్యవధిలోనే ద్విచక్రవాహనంలో పొగలు వచ్చాయి. స్థానికులు నీళ్లు పోయడంతో పొగలు తగ్గాయి.

టౌన్‌ప్లానింగ్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్, ఏసీపీ నాగేంద్ర తదితరులు

చిత్తూరు అర్బన్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ డైరీని టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగేంద్ర, సిబ్బందితో కలిసి శుక్రవారం కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీవో శుభప్రద, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ సీనియర్ నేతకు పలువురి నివాళి



శంకర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పిస్తున్న ఎర్రగుంట్ల క్రిష్ణమనాయుడు

గంగాధరనెల్లూరు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిద్దేశ్వరకొండకు చెందిన టీడీపీ సీనియర్ నేత శంకర్‌రెడ్డి అనారోగ్యంతో గురువారం మరణించిన విషయం తెలిసిందే. ఈ సమాచారం తెలుసుకుని శుక్రవారం శంకర్‌రెడ్డి భౌతికకాయానికి పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల క్రిష్ణమనాయుడు, జిల్లా టీడీపీ యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, టీడీపీ మండలాధ్యక్షుడు స్వామిదాస్, టీడీపీ నేతలు దేవసుందరం, క్రిష్ణారెడ్డి, జ్యోతియాదవ్, రామక్క, గోవిందయ్య, బాలచంద్రారెడ్డి, దేవరాజులు, లోకనాధచారి, జయారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

గొర్రెల పెంపకందారుల సంఘ అధ్యక్షుడిగా నాగరాజ యాదవ్

గుడిపాల, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డీబీపల్లి గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడిగా నాగరాజ యాదవ్‌ను శుక్రవారం ఆ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా మార్కొండ యాదవ్‌ను నియమించారు.

వైభవంగా శివగామి సుందరి సమేత చిదంబరేశ్వరుడి కల్యాణం

● ఉత్సాహంగా విమాన పల్లకి, వృషభ వాహన సేవలు



చిత్తూరు కల్చరల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నగరంలోని గిరింపేట శివగామి సుందరి సమేత చిదంబరేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి అమ్మవార్లకు అతి రుద్ర యాగం, అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణలో ఉదయం విమానపల్లకి, సాయంత్రం వృషభ వాహన సేవల్లో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మధ్యాహ్నం స్వామి అమ్మవార్లకు అత్యంత వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ నిర్వాహకులు డి.క్రిష్ణమూర్తి, అర్చకులు మహేష్, ఉమేష్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

సేద్యపు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోండి



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి

తవణంపల్లె, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): సన్న, చిన్నకార రైతులు ఉపాధి హామీ పథకం ద్వారా సేద్యపు నీటి కుంటను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తహసీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ రేషన్ కార్డుల్లో చేర్పులు, తొలగింపులకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండలంలో జరిగిన భూ రీ సర్వేలో 508 తప్పులు జరిగినట్లు రైతులు ఇచ్చిన వినతుల్లో ఇప్పటి వరకు 250 వినతులను పరిష్కరించినట్లు తెలిపారు. ఉపాధిహామీ ఏపీవో లలిత మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద చిన్న, సన్నాకారు రైతులకు సేద్యపు నీటి కుంటలు (ఫారంపండ్) నిర్మించుకొనేందుకు అవకాశం ఉన్నదని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రెడ్డిబాబు, జడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ శోభ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ నివారణకు చర్యలు

● ఎమ్మెల్యే మురళీమోహన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

పూతలపట్టు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): బర్డ్‌ఫ్లూ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. పూతలపట్టు అంబేడ్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం సీటీబీటీపీ ట్రేడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చికెన్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో చనిపోయిన కోడిమాంసం తినరాదని అన్నారు. కోడి మాంసాన్ని ఉడికించి తింటే ఎలాంటి ఇబ్బంది తలెత్తదన్నారు. ఈ సందర్భంగా సుమారు వెయ్యి మందికి చికెన్ బిర్యానీని ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో సీటీబీటీపీ ట్రేడర్స్ అసోసియేషన్ చైర్మన్ సాగర్ చిట్టిబాబు, బాలాజీ బ్రాయిలర్స్ అధినేత గణపతి నాయుడు, మోహన్ నాయుడు, జీవరత్నం రెడ్డి, సతీష్, సీకేఎన్ రమేష్, రుషి, నగేష్, హేమంత్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, అధికార ప్రతినిధి గంగారపు గోపి, నాయకులు చంద్రమౌళి, చంద్రబాబు, గుంటూరు మురళి, సీకే చిట్టి, నాయకులు, కోళ్ల ఫారాల యజమానులు పాల్గొన్నారు.

హంస వాహనంపై ఏకాంబరేశ్వరుడి విహారం



యాదమరి, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని త్రివేణి సంగమంలో వెలసిన ఏకాంబరేశ్వర కామాక్షి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో స్వామి అమ్మవార్లు ఉదయం హంస, రాత్రి వృషభ వాహనాలపై భక్తులకు దర్శనమిచ్చారు.

ప్రభుత్వ భూముల్లో సాగు చేయొద్దు



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ అరుణకుమారి

పాలసముద్రం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని పంటలను సాగుచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పాలసముద్రం తహసీల్దార్ అరుణకుమారి హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నరసింగాపురం గ్రామ పంచాయతీ టీవీఎన్ఆర్‌పురంలో రైతులతో సమావేశం నిర్వహించారు. చెరువు పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కొంత మంది ఆక్రమించుకుని చదును చేస్తున్నారని 15 రోజుల క్రితం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభుత్వ భూములను సర్వే చేసి అక్కడ ఎలాంటి పంటలను సాగు చేయరాదని, ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ బోర్డు పెట్టించారు. అయితే ఆక్రమించుకున్న రైతులు గత సోమవారం కలెక్టరుకు వినత్రిపత్రమిచ్చి తాము ఆక్రమించిన భూమిలో పంట సాగు చేశామని, ఆ పంట ఎండిపోతే నష్టపోతామని వివరించారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం గ్రామస్తులు, ఆక్రమణదారులతో తహసీల్దార్ సమావేశమై మాట్లాడారు. గ్రామస్తులు మాత్రం ఆక్రమించి సాగు చేయడానికి వీలులేదని, ఆక్రమణదారుల చేతుల్లో ఇప్పటికే ఎక్కువ భూములు ఉన్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమయంలో అక్కడ ఘర్షణ వాతావరణం నెలకొనడంతో ప్రభుత్వ భూమిలో పంటలు సాగు చేయడానికి వీలులేదని తహసీల్దార్ ఆక్రమణదారులకు తెలిపారు. ఆమె వెంట సర్వేయర్ గణేష్, ఆర్ఐ దేవి, వీఆర్వో శ్రీనివాసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాతృభాష జాబితాలో ఎన్నో భాషలు



వెదురుకుప్పంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

వెదురుకుప్పం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలో ఆరు వేల భాషలు ఉండేవని, వీటిలో ఎన్నో భాషలు మాతృభాష జాబితాలోకి చేరిపోయాయని వెదురుకుప్పం ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణశారదతెలిపారు. శుక్రవారం కళాశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వ్యక్తి వికాసానికి తోడ్పడేది భాషా సంస్కృతులే

నగరి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): వ్యక్తి ఉనికిని తెలిపి వికాసానికి తోడ్పడేది భాషా సంస్కృతులేనని నగరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. తెలుగు విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బతుకు తెరువు కోసం ఆంగ్లం అవసరమని, జీవించడం కోసం మాతృభాష తప్పనిసరన్నారు. మనం కూడా మాతృభాషను పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు, చిన్నపాపమ్మ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

25లోగా రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

పూతలపట్టు, ఫిబ్రవరి 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా గుర్తింపు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రతి రైతుసేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఫార్మర్స్ రిజిస్ట్రీ పోర్టల్‌లో ఈనెల 25వ తేదీలోగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడీ ఉమ కోరారు. శుక్రవారం ఆమె మండలంలోని రైతు సేవాకేంద్రంలో మాట్లాడుతూ రైతులు తమ సమీపాన వున్న రైతు సేవా కేంద్రానికి వెళ్లి తమ చిరునామా వివరాలను అందించిన తర్వాతనే గుర్తింపు సంఖ్య పొందుతారన్నారు. రైతు సేవాకేంద్రానికి వెళ్లలేని రైతులు సంబంధిత అధికారులకు ఫోను ద్వారా సమాచారాన్ని అందించవచ్చన్నారు. మండల వ్యవసాయశాఖ అధికారి మధురవాణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న నగరి డీఎస్పీ

వెదురుకుప్పం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రతా నియమ, నిబంధనలను పాటించడం పౌరులందరి బాధ్యత అని నగరి డీఎస్పీ సయ్యద్ మహమ్మద్ అజీజ్ తెలిపారు. శుక్రవారం కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతా విజయులురెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ఎవరూ మత్తు పానీయాల జోలికి పోరాదని సూచించారు. రోడ్డు భద్రత గురించి పోస్టర్స్ తయారు చేసిన విద్యార్థి భానుప్రకాష్‌ను డీఎస్పీ అభినందించారు. రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. కార్వేటినగరం సీఐ హనుమంతప్ప, ఎస్ఐలు సుమన్, రాజ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో డాక్టర్ ధనంజయరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే బాలికల వసతి గృహాన్ని కూడా వారు సందర్శించి రోడ్డు భద్రత, మహిళల హక్కులు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుణశేఖర్‌రెడ్డి



విజయపురం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): వైసీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని కళియంబాకానికి చెందిన గుణశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. దీంతో శుక్రవారం మాజీ మంత్రి రోజాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విద్యను నిర్లక్ష్యం చేయొద్దు: ఎమ్మెల్యే మురళి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యను నిర్లక్ష్యం చేయరాదని, వారి భవిష్యత్తును నిర్ణయించేది విద్య ఒక్కటేనని ఎమ్మెల్యే మురళీమోహన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ విద్యాసంస్థల 15వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వెంకటాచలం ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సన్మానించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చదువుల్లో, క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పి ధరణీ ప్రసాద్ నాయుడు, ఎంఈవో నాగేశ్వర్‌రావు, సీఐ కత్తి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన అవసరం

చిత్తూరు రూరల్, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): టీబీ వ్యాధి పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం చాలా అవసరమని జిల్లా టీబీ నివారణ అధికారి వెంకటప్రసాద్ తెలిపారు. శుక్రవారం స్థానిక సంతపేట మున్సిపల్ స్కూల్‌లో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినప్పుడు గళ్ల వారడం, గళ్లలో రక్త రావడం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఇది టీబీ వ్యాధికి సంకేతమన్నారు.ఈ వ్యాధికి ప్రభుత్వం మందులు, చికిత్స ఉచితంగా అందిస్తోందన్నారు.

మరమగ్గ కార్మికుల కూలీరేట్లు పెంచాలి

నగరి, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): నగరి నియోజకవర్గ పరిధిలో వేలాదిగా వున్న మరమగ్గ కార్మికుల కూలీరేట్లను పెంచాలని సీఐటీయూ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరి ఆర్డీవో భవానీశంకరికి శుక్రవారం వారు వినతిపత్రం అందజేశారు. నిత్యావసర వస్తువుల ధరలు, ఇతరత్రా ధరలు పెరుగుతున్నా మరమగ్గ కార్మికుల కూలీలు మాత్రం పెరగడం లేదని వారు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు మాస్టర్ వీవర్స్‌తో చర్చించి కూలీరేట్లను పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం అందించారు. స్పందించిన ఆర్డీవో మాస్టర్‌వీవర్స్‌తో చర్చించి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు సీఐటీయూ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ సంఘం కోశాధికారి షణ్ముగం, సభ్యులు గణపతి, మైలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

మాల కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన దళిత నాయకులు



నింద్ర, ఫిబ్రవరి 21(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ విజయ్‌కుమార్‌ను శుక్రవారం నింద్ర మండల టీడీపీ దళిత నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్చం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. చైర్మన్‌ను కలిసిన వారిలో దళిత టీడీపీ నాయకులు రమేష్, జగన్, జయరాం, నెటేరి జగన్, నంద, ఎబిరాజ్, దయాలన్ తదితరులు పాల్గొన్నారు.